

## బీసీ సంక్షేమ సంఘం రెండో వార్డ్ యూత్ అధ్యక్షుడి నియామకం

హుజూర్ నగర్ జూన్03 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని రెండో వార్డు యూత్ అధ్యక్షుడిగా వేముల అఖిల్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు మంగళవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అని రంగాల్లో ముందుండాలని బీసీలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ప్రభుత్వ పథకాలు సాధించడంలో బిసి యువత కీలకమైన పాత్ర పోషించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం ఇవ్వాలని నిర్ణయిస్తూ శాసనసభలో ఆమోదం తెలిపిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కుల గణన కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని అదేవిధంగా ,తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లుని వెంటనే ఆమోదం తెలపాలని, స్థానిక రిజర్వేషన్ తో పాటు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగపరమైన రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, చిలక రాజ్ అజయ్ కుమార్, వార్డు ఇన్చార్జులు, బండి నాగేశ్వరరావు, యుగంధర్ ఆచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి హనుమాచారి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ ,వెంకటరత్నం, క్రాంతి కుమార్, బ్రహ్మచారి, వై లింగరాజు, వెంకటరమణ, రాగి రాజశేఖర్, , కర్నే కృష్ణ, రావి నూతల ఇందిర, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు,తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తను పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నాలుగు రోజుల క్రితం మిట్టపల్లి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తండ్రి మిట్టపల్లి మాణిక్యం గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు మిట్టపల్లి లక్ష్మణ్ తండ్రి అకాల మృతి పట్ల కేకే మహేందర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, నాయకులు కొండాపురం శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ కొంగరి కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఆథ్లెటిక్ పోటీలలో గట్టెపల్లి హై స్కూల్ విద్యార్థిని కి సిల్వర్ మెడల్



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-03వాయిస్ టుడే: హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో జూన్ ఒకటవ తేదీన సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గట్టేపల్లి హై స్కూల్ విద్యార్థిని జి రమాదేవి పన్నెండు సంవత్సరాలు విభాగం షాట్ పుట్ త్రో లో రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానం సాధించి, సిల్వర్ మెడల్ గెలుచుకోవడం జరిగింది. రాష్ట్రస్థాయి క్రీడలలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని రమాదేవి ని సుల్తానాబాద్ మండల విద్యాధికారి రాజయ్య, పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ, ఏ ఏ పీసీ చైర్మన్ కళ్యాణి , పెద్దపెల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ గట్టయ్య , ప్రణయ్ పిడి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు..



## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమాని కాపర్తి సాగర్

వాయిస్ టుడే ప్రతినిధి జూన్ 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అర్చకుల సమక్షంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఆయన వీరాభిమాని కాపర్తి సాగర్ హుస్నాబాద్ లోని ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హరీష్ రావు పేరు మీద స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. హరీష్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి ప్రజలకు మరింత మెరుగైన సేవలు చేయాలని కోరుకున్నట్లు సాగర్ తెలిపారు.

# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-03వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాలను పంపిణి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతో పాటు విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చు అదేవిధంగా రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాల నుండి తట్టుకొని రైతు లబ్ధి పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు.రైతులు రోహిణి కార్తిలో వరి నార్లు




పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చిడ పీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందని వివరించారు నవంబర్ లోని అనురాధ కార్తిలో నార్లు పోసుకోవడం ద్వారా రైతులు పకృతి వైపరీత్యాల నుండి వడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగబడులు పండుటకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పి, పద్మ ఎ.రాజు డి.ప్రశాంతు వై, రవితేజ ఆర్.స్వప్న సౌమ్య వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం

హుజూర్ నగర్ జూన్03( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో స్థానిక ఇందిరా సెంటర్ నందు అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు 60నుంచి 65 సంవత్సరాలకు పెంచినందుకు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష నుంచి రెండు లక్షలు ప్రకటించినందుకు ఐ ఎన్ టి యు సి అనుబంధ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి దనసరి సీతక్క ఫ్లెక్సీలకు పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష నుంచి రెండు లక్షల వరకు రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అభినందనీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయిఅని, సామాజిక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ స్వీట్లు పంచుకున్నారు రాష్ట్రా ప్రభుత్వానికి ఐఎన్టియుసి నాయకులు అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో..... ఐఎన్టియుసి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి నాయకులు సలిగంటి జానయ్య మద్దం నాగేందర్ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు %ణ%. శాంతరాజ్యం.. రాములమ్మ.%ఖ%. సునిత కుమారి..%చీ%.సుధరాణి.%ఖ%.కళ్యాణి.సుజాత. రేణుకా. అక్కమ్మ.. తిరుపతమ్మ. తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలను అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు అందరూ సహకరించాలి

గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

సిద్దిపేట పట్టణంలో మూతపడి ఉన్న గ్రంథాలయాన్ని తిరిగి పున ప్రారంభం

ముఖ్య అతిథులుగా సి ఐ ఉపేందర్



సిద్దిపేట పట్టణంలోని కెసిఆర్ నగర్లో ఈరోజు ఉపయోగంలో లేని గ్రంథాలయాన్ని గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి ఈరోజు పున ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలను రక్షించుకోవాలని గత ప్రభుత్వంలో గ్రంథాలయాలను మూతపడేసారని వాటికి నిధులు లేక కొన్ని గ్రంథాలయాలను ఉపయోగములు లేకుండా చేశారని ఇకనుండి గ్రంథాలయాలను ఉపయోగంలోకి తెచ్చి విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో తెచ్చేందుకు తమ వంతు సహకారం ఉంటుందని ప్రభుత్వం తరఫున తనకు వీలైనంత మేరా గ్రంథాలయాల యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రంథాలయంలో ఏ సమస్య ఉన్న తన సృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని విద్యార్థులకు అన్ని రకాల సేవలను అందుబాటులో వస్తానని నిరుద్యోగులకు మెటీరియల్ విషయంలో ఏదైనా లేకుంటే తన దృష్టికి తీసుకువస్తే అన్ని రకాల సేవలను అందుబాటులో తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు నిరుద్యోగులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ జి టి యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-03వాయిస్ టుడే: ఎస్ జి టి యూనియన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నాలుగో రోజు లో భాగంగా సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని నాణ్యమైన విద్యను పొందాలని గ్రామస్తులకు సూచించారు.ప్రధానోపాధ్యాయులు పూసాల రజని తన కుమార్తెను తాను పనిచేస్తున్న ఇదే పాఠశాలలో ఐదవ తరగతిలో నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని మా పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభను పరీక్షించి సంతృప్తి చెందిన పాఠశాలలో చేర్పించాలని తెలిపారు.పాఠశాలఉపాధ్యాయులు వి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో పాఠశాలను సకల సదుపాయాలు కల పాఠశాలగా తీర్చిదిద్దామని ఈ పాఠశాలలో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ భూమేష్ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయులు గల మన బడిలోనే పిల్లలను చేర్పించాలని కోరారు.వైకే ఫౌండేషన్ సాయి మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించుటకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు ఈ పాఠశాలలో చదువుతున్న మా పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని, ఇంగ్లీషులో మాట్లాడుతున్నారని గణితంలో మంచి ప్రతిభ చూపిస్తున్నారని సంతోషం వ్యక్తపరిచారు. ఎస్ జి టి యు, రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు మీ పిల్లలను బడికి పంపించండి చాలు, నాణ్యమైన విద్య అందించే బాధ్యత మాది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటి యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల కిషన్, తుల సుధాకర్ రావు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊకంటి విజేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బారాజు రమణరెడ్డి, గోనె సత్యం లు ఉపాధ్యాయులు రవీందర్, ఆంజనేయులు, పరశురాం, శ్రీలత, జయలు పాల్గొన్నారు..